


వెలుగుల వెల్లి
ఫోటో: పి. రామారావు, రాజమండ్రి

## ★ రైలు ప్రమాదం ★

ఆమె ఆరోగ్య పరిస్థితి సంబంధించినదని. రోజూ వాళ్లు సరిగా వెళ్ళవలసిన వేళకు పిల్లలు వెళ్ళడం కనిపించకపోతే ఏమీ తోచేదికాదు. వాళ్లు ఉన్నట్టుండి ఒక్కసారిగా కనపడ్డం మానేశారు. అవి సెలవుల రోజులయినా కావు. ఆ విడకు బదిలీ అయిందో; వంట్లో బాగులేదో - తరవాత కొన్నాళ్ళకే తాను వ్యాపారం చేసుకోడం జరిగింది. తరవాత వాళ్లు మళ్లీ యథాప్రకారం వెళ్తున్నారుగాని ఇప్పటికప్పుడే పరీక్షయింది. ఆమె ఇంకా అలాగే వెళ్తూ ఉండివున్నట్టు; గాని, ఆ అమ్మాయిమాత్రం ఇంకా అలా ఎలా ఉంటుంది? ఈ పాటికి ఏ కాలేజీలోనో చదువుతూ ఉండాలి లేదా, తల్లిలాగే తానూ తయారవడానికి కావాలనుకుంటే ట్రెయినింగయినా చదువుతూ ఉండాలి.

ఈ ప్రకృతివిశేషం ఏమంతగా ఇష్టపడలేదు పార్వతీశానికి. ప్రయత్నపూర్వకంగా దానిని చెరిపి ఇంకొకదానిని ఆ స్థానంలో ప్రతిష్ఠించాడు. కాశ్మీర్‌లోని సౌందర్యభూయిష్ఠమయిన దాల్ సరస్సుప్రాంతం ఈమారు చిన్నపిల్ల లేదు తా మిద్దరే. ఏ ఎటుచూసినా పూలవలె వన్నె - అంతా పరమ రమణీయంగా ఉంది. ఆమె ఏపిల్ కందుకోసి

# ★ రైలు ప్రమాదం ★


పోతే తిన్నగా వెళ్ళిపోతాడు. అయితే వెనక్కి తిరిగి చూస్తాడు.

తను పిలిచిన పిలుపుతో అతనూ తనని గుర్తుపట్టాడు. తనతో వచ్చిన మనుష్యులను వెళ్తూవుండమని వెనక్కు వచ్చాడు. కుశల ప్రశ్నల అనంతరం ఇద్దరూ కలిసి, జట్కా మీద బయలుదేరేరు

జట్కా ఆగేలోపున బాగా అరిగిపోయిన గ్రామఫోను ప్లేటుకంటె నీరసమయిన గొంతుతో సోమరాజు ఒక పెద్ద గ్రంథానికి కావలసినంత విషయం చెప్పకొని పోయాడు.

వాళ్ళ పెత్తండ్రి గారికి జబ్బుగా ఉందట. అక్కడ బొబ్బిలిలో దొరకని మందులు ఇక్కడ దొరుకుతాయనిట. అసలు వాళ్ళది బొబ్బిలికి అయిదారు మైళ్ళ దూరంలో ఉండే ఏదో పల్లెటూరు. పెత్తండ్రిగారు ఎలాగూ దక్కిపోవడం ఖాయమే అయినప్పటికీ, ఆయన ఆస్తి ఏ కొంచెమో కలుగుతుంది కాబట్టి తుది కొసవరకూ అన్ని ప్రయత్నాలూ చేసేమనిపించుకోవాలని—

పెదనాన్నగారి జబ్బు సంగతితో పాటు తన పెద్దకూతురికి గత సంవత్సరమే అయిదు వేలు కట్నమిచ్చి తాను పెళ్ళి చేయడం ఇప్పుడిప్పుడే పురిటి రోజులు కావడమూ, ఎఫ్. ఏ ఫస్టు క్లాసులో పాసయి తీరుతానుకొన్న అల్లుడు రికమెండెడ్ డిగ్రీతో బైట పడడమూ, తన పిల్ల తరవాత కుర్రవాడు స్కూలు ఫయినలు పాసయినవాడూ, వాణ్ని ఎక్కడ ఉంచి కాలేజి చదువు చదివించడమూ అన్నది ఒక బ్రహ్మాండమైన సమస్య కావడమూ ఇవన్నీ వివరంగా విశదీకరించేడు, తన గురించి చెప్పినట్టే, తన ఉమ్మడి మిత్రులందరి గురించీ అంతా పూసగుచ్చినట్లు చెప్పకొనిపోయాడు. గంట స్తంభందాకా జట్కా మాట్లాడుకున్నా, కన్యకాపరమేశ్వరి ఆలయం దగ్గర దిగిపోయి, దగ్గరలోని కాఫీహోటల్లో కాఫీ తాగి, మందుల షాపుల వంకకు నడక ప్రారంభించాడు.




ఆ దగ్గును అణచండి-ఆ గొంతుపుండుకు ఉపశమనం కలిగించి మాన్పండి-రొమ్ము, శ్వాసకోశ బాధలను వెంటనే తొలగించండి

పెప్స్ సేవించండి. **PEPS**

జగద్విఖ్యాతి గాంచిన
గొంతు, రొమ్ము టేబ్లెట్లు.
మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.



పెప్స్ టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన, నివారక సారములు కలవి. మీరు పెప్స్‌ను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరిఅయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స్ అంత శక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స్ దగ్గులను అణచివేస్తాయి. గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి, కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్ఫ్లుయేంజా. బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.

మద్రాసు హోల్ ఏజంట్లు: దాదా & కంపెనీ, పార్కుటౌన్, మద్రాసు-3.


ఊరికి దూరంగా వున్న ప్రాంతాల్లో ఇంకా కొంచెం వెలుగు కనిపిస్తూనే వున్నా, బజారుమధ్యను దీపాలకాంతిలో ఎప్పుడో రాత్రయినట్టుంది. సోమరాజు బలవంతం చేసినా మందుల షాపులోనికి వెళ్ళకుండా బైట నిలబడ్డాడు పార్వతీశం.

పిల్లి పిల్లల్ని ఏడు యిళ్ళు తిప్పుతున్నట్టుగా సోమరాజు బజారులోని మందులషాపులన్నింటికీ తిప్పాడు. అన్ని చోట్లా ధరలు కనుక్కుంటూ వుండడమూ, ఇవన్నీ 'అసలు ధర' లేనా అని అడుగుతూ వుండడమూ, షాపువాళ్ళు తాము మనిషికొక బేరం చెప్తామా అని నొచ్చుకుంటూ వుండడమూ యిదంతా మామూలయిపోయింది పార్వతీశానికి విసుగు పుట్టుకొచ్చింది. తాను ఏ కిళ్ళీదుకాణం దగ్గర బెంచీమీదనో కూర్చుంటాననీ అతన్ని మందులు కొనడం పనిపూర్తిచేసుకొని రమ్మనీ చెప్పాలన్నంతవరకూ వచ్చింది. కాని, మొగమాటంపడిపూరుకున్నాడు. సోమరాజు అతని మనసు కనిపెట్టినట్టే, అన్నాడు: "ఈ మందులషాపులవాళ్ళకన్నా వెండి బంగారాల వర్తకులొకకన్నా తమకంటే న్యాయవంతులూ నిజాయితీపరులూ లేనట్టు మాట్లాడతారు. తీరా చూసి నమ్మకంగా వాడికగా కొంటున్న వాళ్ళనే మోసం చేస్తారు. ఏమంటే మేమిచ్చేది విదేశీమందు, ఫలానా గొప్ప కంపెనీదంటారు మందుల షాపువాళ్ళు — బంగారంషాపువాళ్ళు తాము అమ్మేది తప్ప తక్కినదంతా కల్తీబంగారమే అంటారు; అయితే వాళ్ళదగ్గర కొన్న వస్తువునే మళ్ళీ వాళ్ళ దగ్గరకు తిరాయింపుకు తీసుకొని వెళ్ళినా నీరు బంగారమే అంటారు – అంచేత వీళ్ళ మాటలను నమ్మి ఊరుకునే వాళ్ళం కామని తెలియజెయ్యాలి. అదీ కాక బేరం అన్నప్పుడు బేరమే; దమ్మిడీమాత్రం ఎందుకు ఎక్కువ ఇవ్వాలి" అని మళ్ళీ మొట్టమొదట వెళ్ళిన షాపుకి వెళ్ళి, ఇంకొక షాపువాళ్ళు తక్కువ ధరలకి ఇస్తామన్నారనీ అయినా ముందుగా వీరిని అడగందే అక్కడ కొనదలచుకోలేదని చెప్పి హేం చేసిచేసి మొత్తం మూడ్రూపాయల మందులలోనూ మూడణాల మూడుకాన్లో, మూడు దమ్మిడీలో లాభం సంపాదించిన విక్రమార్కుడుగా బైట పడ్డాడు సోమరాజు.

భోజనానికి తన బంధువులయింటికి వెళ్తున్నాడు సోమరాజు. పార్వతీశం రానే మరా వల్లకాదన్నాడు. సోమరాజు "అయితే సరే పద, పానకాలు హోటలుకి పోదాం" అన్నాడు.

"పానకాలు హోటలా! ఇక్కడే ఇన్నాళ్ళు పానకాలు హోటలుగానే వుందా?"

"ఏం పానకాలు హోటలంటే నీకంత నీరసంగా వుందా?"

